శ్రీవారి తెప్పోత్సవానికి ఏర్పాట్లు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి తెప్పోత్సవానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 21న స్థానిక శ్రీవారి నృసింహసాగర్(పుష్కరిణి)లో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. పుష్కరిణిని శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని నింపుతున్నారు. భక్తులు నిలబడి తిలకించేందుకు వీలుగా గట్లుపై ఉన్న పిచ్చి మొక్కలు, చెత్త తొలగిస్తున్నారు. ఉత్సవానికి ఉపయోగించే తెప్పను సిద్ధం చేస్తున్నారు. పుష్కరిణి చుట్టూ విద్యుద్దీపాలంకరణలు చేస్తున్నారు.



సిద్ధమవుతున్న తెప్ప

విద్యార్థుల సంఖ్య పెంపుదలకు చర్యలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదలకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యా శాఖాధికారిణి ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. 'ప్రవేశాలు తగ్గి, కొలువులు తగ్గి' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. డీఈవో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో గతేడు కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య 6,281 తగ్గింది వాస్తవమేనన్నారు. ఏటా పాఠశాలలు పునఃప్రారంభమయ్యాక, 'బడి పిలుస్తోంది' పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను బడుల్లో చేర్పిస్తున్నట్లు చెప్పారు. డీఎస్సీ-2025 ద్వారా జిల్లాలో 2018-25 వరకున్న 777 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేశామన్నారు. 2027 మే వరకున్న 22 ఖాళీలను డీఎస్సీ-2026 ద్వారా భర్తీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.



మాట్లాడుతున్న వెంకటలక్ష్మమ్మ

అన్నదాతకు బీమా అభయం

✦ రబీకి డిసెంబర్ 15 వరకు గడువు

నూజివీడు, చాట్రాయి, న్యూస్‌టుడే: ఎల్‌నినో రైతుల్ని వెంటాడుతున్న పరిస్థితుల్లో పంటల బీమా ఆశా కిరణంగా మారనుంది. దిగుబడి ఆధారంగా ఇచ్చే బీమా కోసం ప్రతి రైతు సకాలంలో ప్రీమియం చెల్లించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం ఏడాదిలో రెండు విడతలుగా అమలు చేస్తారు. ఖరీఫ్, రబీకి రైతులు విడివిడిగా బీమా ప్రీమియం చెల్లించాలి. ప్రభుత్వ ప్రకటించిన పంటలకు బీమా వర్తిస్తుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు నష్టం జరిగి తద్వారా పంట దిగుబడులు తగ్గినా బీమా కంపెనీలు పరిహారం చెల్లించాలి.

కోత ప్రయోగాలు కీలకం

పంటల బీమా పంట కోత ప్రయోగాలు కీలకం. ఖరీఫ్, రబీ పంటలు చేతికందే దశలో జిల్లా ప్రణాళికా శాఖ ద్వారా పంటల కోత ప్రయోగాలు చేపడతారు. వర్షాపాతం, వర్షాభావంతో ఉన్న రోజులు, గత అయిదేళ్లలో ఏ పంట ఎంత దిగుబడి వచ్చింది. ఇప్పుడు ఎంత వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కల ఆధారంగా బీమా చెల్లిస్తారు.

ప్రకటిత పంటలు, బీమా, చెల్లించాల్సిన ప్రీమియం(రూ.లలో)

పంట	ఎకరాకు బీమా	ప్రీమియం
శనగ	32,000	368
వరి	43,000	500
జొన్న	19. 800	59
మొక్కజొన్న	35,000	483
మినుము	20,500	60
మిర్చి	1,05,000	525

రైతులే చెల్లించేలా..

కూటమి పాలన వచ్చాక రైతులే బ్యాంకులు, మీ సేవా కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించేలా చేశారు. వారు సాగు చేసే పంటను నమోదు చేసి నగదు చెల్లించాలి. రబీకి వరి మినహా మిగిలిన పంటలకు డిసెంబరు 15, వరికి డిసెంబరు 31 వరకు అవకాశం కల్పించారు.

మహిళలకు కుట్టు శిక్షణ

సత్రంపాడు(ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: సత్రంపాడులోని యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయంలో ఈ నెల 23 నుంచి మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ నివ్వనున్నట్లు ఆ సంస్థ సంచాలకుడు ఫణి కిశోర్ తెలిపారు. భోజన, వసతి సదుపాయాలూ కల్పిస్తామన్నారు. శిక్షణానంతరం ఉచితంగా టూల్ కిట్ అందజేస్తామని, మరిన్ని వివరాలకు సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు ఉద్యోగ మేళా

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: భీమడోలు శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన బుధవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు తెలిపారు. 12 ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొని, సుమారు 850 మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తారని చెప్పారు. ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ తదితర కోర్సులు చదివి.. 18-35 ఏళ్ల వయసున్న వారు అర్హులన్నారు. అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరింపూడి సర్పంచి బరిలో భారతి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బలపర్చిన ఓడూరి భారతి కొయ్యలగూడెం (పరింపూడి) పంచాయతీ సర్పంచి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచారు. ఆమె మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే బాలరాజు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.



ర్యాలీలో అభ్యర్థితోపాటు ఎమ్మెల్యే బాలరాజు

అక్వాన్ తుపానుపై విద్యుత్తు శాఖ అప్రమత్తం

గురుద్వారా, న్యూస్‌టుడే: అక్వాన్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్తు సరఫరాలో ఏర్పడే అంతరాయాలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు సంస్థ సన్నద్ధమైందని సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి, పోలవరం జిల్లాల్లో 703 ప్రత్యేక బృందాలు, 8,161 మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. అత్యవసర సేవల కోసం 24,400 విద్యుత్తు స్తంభాలు, 1,848 ట్రాన్స్‌ఫార్మర్లు, 4 వేల కిలోమీటర్లకు అవసరమైన కండక్టర్లు, జేసీబీలు, 332 డీజిల్ జనరేటర్లు, 41 కంట్రోల్‌రూంలు అందుబాటులో ఉంచామన్నారు. ఆసుపత్రులు, తాగునీటి పథకాలు, అత్యవసర కేంద్రాలకు నిరంతర విద్యుత్తు సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అత్యవసర సమాచారం కోసం 1912కు ఫోన్ చేయాలని వినియోగదారులకు సూచించారు.

తేదీ మార్చి.. సర్కారును ఏమార్చి..

☛ సర్వీసు ముగిసినా కొనసాగుతున్న వైద్యురాలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పుట్టిన తేదీ మార్చి ఆర్నెల్లుగా సర్కారు కొలువులో కొనసాగుతున్నారు ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఓ విభాగం వైద్యురాలు. ప్రతి నెలా సుమారు రూ. 1.50 లక్షల చొప్పున జీతం తీసుకున్నారు. ఈ విషయం వెలుగు చూడటంతో సంబంధిత అధికారులు హడావుడిగా ఉన్నతాధికారులకు నివేదిక పంపారు. సర్వీసు రిజిస్టర్ (ఎస్‌ఆర్)లో పుట్టిన తేదీ మార్చి సర్వీసు కాలం మరో 16 నెలలు పెంచుకున్నారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా విధుల్లో చేరారు. అప్పట్లో పదో తరగతి మార్కుల జాబితా ఆధారంగా సర్వీసు రిజిస్టర్‌లో పుట్టిన తేదీ నమోదు చేశారు. తర్వాత 2017లో సంవత్సరం, తేదీ, నెల మార్చి సర్వీసు పెంచుకున్నారు.

బయటపడిందిలా..

ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగుల దస్త్రాలన్నింటినీ డిజిటలైజేషన్ చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ ఎస్‌ఆర్‌లో వివరాలు పొందుపరుస్తున్నారు. డ్రాయింగ్ అధికారి దస్త్రాలు డిజిటలైజేషన్ చేస్తుండగా.. ఎస్ఆర్‌లో పుట్టిన తేదీని మార్చి ఎంట్రీ చేసినట్లు గుర్తించారు. సంబంధిత అధికారులు ఆమెను ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగు చూసింది. దీనిపై డీఎంఈకు నివేదిక పంపారు. సంబంధిత పైఅధికారిణిని వివరణ కోరగా.. ఎస్ఆర్‌లో ఎంట్రీ గుర్తించామన్నారు. అందులో పుట్టిన తేదీ మార్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఆమె పేర్కొన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: క్రిస్మస్, సంక్రాంతి పండగల నేపథ్యంలో ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ అధికారులు తెలిపారు. డిసెంబరు 6 నుంచి జనవరి 31 వరకు సికింద్రాబాద్- శ్రీకాకుళం రోడ్డు(07425), డిసెంబరు 7 నుంచి ఫిబ్రవరి 1 వరకు శ్రీకాకుళం రోడ్డు- సికింద్రాబాద్(07426), డిసెంబరు 1 నుంచి జనవరి 26 వరకు చర్లపల్లి- శ్రీకాకుళం రోడ్డు(07037) రైళ్ల నడపనున్నట్లు చెప్పారు. డిసెంబరు 2 నుంచి జనవరి 27 వరకు శ్రీకాకుళం రోడ్డు- చర్లపల్లి(07038), డిసెంబరు 3 నుంచి జనవరి 28 వరకు చర్లపల్లి- కాకినాడ టౌన్(07039), డిసెంబరు 4 నుంచి జనవరి 29 వరకు కాకినాడ టౌన్- చర్లపల్లి(07040) రైళ్ల తిరుగుతాయని వారు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోతనపల్లి.. పోలవరం మీదుగా పులి పయనం

చాట్రాయి, న్యూస్‌టుడే: చింతలపూడి మండలంలో సోమవారం సంచరించిన పెద్ద పులి రాత్రి ఆ మండలం శివాపురం మీదుగా తమ్మిలేరును దాటి చాట్రాయి మండలం చిన్నంపేటలో ప్రవేశించింది. అర్ధ రాత్రి సమయంలో పోతనపల్లి అడవి నుంచి పోలవరం సమీపంలోని విస్సన్నపేట-వెలగపల్లి రహదారిని దాటి అడవిలో ప్రయాణిస్తూ గండి చెరువు వద్ద కొంచెం సమయం విశ్రాంతి తీసుకుంది. తరువాత ఎర్రంపల్లి మీదుగా లింగపాలెం మండలం మల్లేశ్వరం వచ్చింది. పోతనపల్లి అటవీ మార్గంలో అర్ధ రాత్రి సమయంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి పులి రహదారి దాటుతుండగా గమనించి సమాచారం ఇవ్వడంతో పోలీసులు, అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. నూజివీడు రేంజర్ సత్యనారాయణ సిబ్బందితో చేరుకుని పోలీసులతో కలిసి గ్రామాల్లో మైకుతో ప్రచారం నిర్వహించారు. పులి సంచారం మధ్యాహ్నం వరకు ట్రాకర్‌లో కనిపించలేదని రేంజర్ సత్యనారాయణ తెలిపారు. పగటి సమయంలో విశ్రాంతి తీసుకుని రాత్రి సమయాల్లో ప్రయాణిస్తుందని తెలిపారు. కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా పెట్టామని, ఆయా గ్రామాల్లో ప్రజలు రాత్రి సమయంలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. అటవీ ప్రాంతానికి పశువులు, మేకలను మేత కోసం తీసుకెళ్లొద్దని తెలిపారు. ఇది



పోలవరం అడవిలో పులి అడుగు, దాని కదలికలను గుర్తించే ట్రాకర్

తిరిగి తాను వచ్చిన మార్గంలోనే వెనకకు ప్రయాణం చేసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. పోలవరం, పోతనపల్లి పరిధిలో అటవీ ప్రాంతం విస్తరించి ఉండగా సమీప గ్రామాల ప్రజలు ఆ ప్రాంతాల్లో సంచరించవద్దని ఆయన సూచించారు.

అది ఆత్మహత్య కాదు.. హత్య..!

☛ పోలీసులకు ఫిర్యాదు చేసిన యువకుడి కుటుంబ సభ్యులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో ఓ యువకుడి మృతి మిస్టరీగా మారింది. అతడు చనిపోయిన రెండు రోజులకే ప్రియురాలు ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో అతనిది ఆత్మహత్య కాదు, హత్య అని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎం.నాగులపల్లికి చెందిన చవటపల్లి రవితేజ(24) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 6న సాయంత్రం 4 గంటల సమయంలో కిరాయికి వెళ్తున్నానని ఇంటి దగ్గర చెప్పి బయటకు వెళ్లారు. రాత్రి అయినా తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఫోన్ చేయగా కూరగాయలు వేసుకుని కిరాయికి భీమవరం వెళ్లానని చెప్పారు. మరుసటి రోజు ఈ నెల 7న తెల్లవారు జామున ఇంటి వరండాలో ఉరేసుకొని వేలాడుతూ కనిపించారు. ఆత్మహత్యగా భావించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఖననం చేశారు. అతనికి గతంలో పరిచయం ఉన్న అదే గ్రామానికి చెందిన శ్రీవల్లి కూడా నల్లజర్ల మండలం పుల్లలపాడులో పుట్టింటి వద్ద ఈ నెల 9న ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె మృతదేహానికి పుట్టింటి వద్దే దహన కార్యక్రమాలు నిర్వహించారు. రవితేజ మృతి చెందిన నాటి నుంచి అతడు ఉపయోగించిన సెల్ ఫోన్ కనిపించడం లేదు. దీంతో తన కుమారుడిది ఆత్మహత్య కాదు, హత్య అని అతని తల్లిదండ్రులు భావించారు. శ్రీవల్లి అత్తంటివారిపై అనుమానంతో రవితేజ తల్లి ద్వారకా తిరుమల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఖననం చేసిన రవితేజ మృతదేహాన్ని మంగళవారం బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కేజీ 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -110 రిటైల్ ధర 137 చికెన్ విత్ స్కిన్ - 212 చికెన్ స్కిన్‌లెస్ - 240.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 120, 128, 139 చికెన్ విత్ స్కిన్ - 230 చికెన్ స్కిన్‌లెస్ - 240.

యువకుడి బలవన్మరణం

గణపవరం(నిడమర్రు గ్రామీణం), న్యూస్‌టుడే: ఉరేసుకొని యువకుడు మృతి చెందిన ఘటన గణపవరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గణపవరం బస్‌స్టాండు సమీపంలో అనుపోజు పవన్ కుమార్(32), భార్య శైలజ, ఇద్దరి పిల్లలతో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఇటీవల మద్యానికి బానిసైన పవన్ కుమార్ భార్యతో తరచూ గొడవ పడేవారు. ఇటీవల శైలజ పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయారు. మన స్తాపానికి గురైన అతడు.. మంగళవారం రాత్రి బస్‌స్టాండ్ సమీపంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించారు. మృతుడి సోదరుడు పూర్ణ చంద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మణికుమార్ తెలిపారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2ఎ అంతస్థు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002, బ్రాంచ్ ఆఫీస్ : ఏలూరు.

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) రూల క్రింద 30 రోజుల అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/ హామీదారుల వివరాలు :
1) వెంకట లక్ష్మీ నున్న, భర్త: శ్రీ సుబ్రమణ్యేశ్వరరావు, రామాలయం వీధి, యర్రగుంటపల్లె, పశ్చిమ గోదావరి జిల్లా-534460, ఆంధ్రప్రదేశ్,
2) నున్న శ్రీ సుబ్రమణ్యేశ్వరరావు, తండ్రి: కృష్ణారావు, రామాలయం వీధి, యర్రగుంటపల్లె, పశ్చిమ గోదావరి జిల్లా-534460, ఆంధ్రప్రదేశ్,
3) నున్న ధీరజ్‌కుమార్, తండ్రి: శ్రీ సుబ్రమణ్యేశ్వరరావు, రామాలయం వీధి, యర్రగుంటపల్లె, పశ్చిమ గోదావరి జిల్లా-534460, ఆంధ్రప్రదేశ్,
4) కూచిపూడి మనోజ్ కుమార్, తండ్రి: కూచిపూడి కిరణ్ కుమార్, డి.నెం.6-18/ఇ, కొమ్ముగూడెం, వాటర్ ట్యాంక్ దగ్గర, చింతలపూడి మండలం, రాచర్ల, పశ్చిమ గోదావరి జిల్లా-534460, ఆంధ్రప్రదేశ్,

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు **నున్న ధీరజ్ కుమార్ గారికి** చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: ఋణ ఒప్పంద నెం. ELRUBTF2304270008.

ఇందమూలముగా తెలియజేయడమేమనగా మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్") ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"తో వీలినం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్"గా మార్పు చెందింది. ఇది తేది. 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది. 30-11-2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేటు, గిండీ, చెన్నై-600032 **మరియు ఆఫీస్: డి.నెం.22బి-13-8, 2వ అంతస్థు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002, బ్రాంచ్ ఆఫీస్ : ఏలూరు (ఇకపై కంపెనీ/ఋణదాతగా పేర్కొనబడుతుంది).**

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింది **తేది. 23.09.2025న** జారీ చేసిన డిమాండ్ నోటీసులలో పేర్కొన్న **తేది. 23.09.2025** నాటికి బకాయి మొత్తం **రూ. 14,29,426/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవైఆరు రూపాయలు మాత్రము)** తో పాటు ఇటీవల వడ్డీ / ఖర్చులు మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల లోని నిబంధన 8తో చదువుకునేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను **తేది. 09.01.2026న** లాంఛనంగా **స్వాధీనం** చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో **తేది. 09.10.2026 న** భౌతిక **స్వాధీనం** కూడా చేసుకొనిరి.

సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ నోటీసు ప్రచురించిన తేది ఈ నోటీసు చేరిన తేది నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఇ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం జరిగే తేది మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఇ-వేలం నిర్వహించనున్న సరీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీరు తెలుపబడును.

అందువల్ల మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడ్డ మొత్తంతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి అయిన ఖర్చులను మరియు అయిన ఇటీవల వడ్డీ, ఖర్చులు, ఛార్జీల మొత్తాన్ని అమ్మకం ప్రకటన ప్రచురణ తేదికి ముందుగా చెల్లించినచో, ఆస్తి అమ్మకంపై ఏలాంటి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకొనవచ్చును.

షెడ్యూలు స్థిరాస్తి వివరములు

చింతలపూడి ఎస్‌ఆర్ఓ నందలి దస్తావేజు నెం.3816/2023 ప్రకారం నున్న ధీరజ్ కుమార్ గారికి చెందిన తనఖాపుంచిన ఆస్తి వివరములు:
పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, చింతలపూడి సబ్ జిల్లా, చింతలపూడి మండలం, యర్రగుంటపల్లి గ్రామ పంచాయతీ మరియు యర్రగుంటపల్లి గ్రామ ఆర్.యస్ నెం. 139-2ని2 నందలి మొత్తం ఎ. 1.80 సెంట్లలోని ఎ. 0.25 సెంట్లు లేదా 1210 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం అన్ని అనుభుక్తపు హక్కులతో పాటు కలదు. **దీనికి హద్దులు: తూర్పు:** మిరియాల సత్యవతికి చెందిన భూమి, **దక్షిణం:** ఆర్&బి రోడ్డు, **పడమర:** వేమూరి సాయిబాబుకు చెందిన భూమి, **ఉత్తరం:** ఆళ్ళ సాంబమూర్తికి చెందిన భూమి.

తేది : 17-11-2026 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: ఏలూరు. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
జోనల్ ఆఫీస్ : డి.నెం.22బి-13-8, 2ఎ అంతస్థు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002, బ్రాంచ్ ఆఫీస్ : ఏలూరు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 8(6) రూలు క్రింద 30 రోజుల అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/ హామీదారుల వివరాలు :
1) జక్కుం జవహర బాబు, తండ్రి: శ్రీ జక్కుం గొపయ్య, హెచ్.నెం.7-68, మెరక వీధి, శివాలయం గుడి దగ్గర, చింతలపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534460.
2) శ్రీమతి జక్కుం వాసుకి, భర్త: శ్రీ జక్కుం జవహరబాబు, హెచ్.నెం.7-68, మెరక వీధి, శివాలయం గుడి దగ్గర, చింతలపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534460.
3) శ్రీ నిమ్మగడ్డ దుర్గారావు, తండ్రి: శ్రీ సుబ్బారావు, నెం. 7-209, రత్న గ్రామం, జడ్.పి. గరల్స్ హైస్కూల్, చింతలపూడి, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534460.

విషయం: 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయిపడిన మొత్తాలను వసూలు చేయుటకు **జక్కుం జవహర్ బాబు గారికి** చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక: ఋణ ఒప్పంద నెం. ELRUBTF1610220004.

ఇందమూలముగా తెలియజేయడమేమనగా మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్") ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"తో వీలినం కాబడింది. ఇటీవల "శ్రీరామ్ ఫైనాన్స్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్"గా మార్పు చెందింది. ఇది తేది. 30-11-2022 నుంచి పేరు మార్పుకు సంబంధించిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్ కార్పొరేషన్ తేది. 30-11-2022 ద్వారా మార్పు చెందింది. దీని రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, దక్షిణ దిశ, ఇండస్ట్రియల్ ఎస్టేటు, గిండీ, చెన్నై-600032 **మరియు ఆఫీస్: డి.నెం.22బి-13-8, 2వ అంతస్థు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, వెంకటరామ పవర్ ప్రెస్ రోడ్, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002, బ్రాంచ్ ఆఫీస్ : ఏలూరు (ఇకపై కంపెనీ/ఋణదాతగా పేర్కొనబడుతుంది).**

సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింది **తేది. 20.01.2